క్లుప్తంగా

రాజమండ్రి వెళ్లి పింఛన్ అందజేత


పెన్షన్ అందిస్తున్న వలంటీర్

జంగారెడ్డిగూడెం రూరల్: వలంటీర్ల సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు. అనారోగ్యంతో రాజమండ్రిలో చికిత్స పొందుతున్న జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన దుగ్గిరాల దుర్గారావుకి గ్రామ వలంటీర్ షేక్ సలీమున్నిషా పింఛన్ రూ.3 వేలు అందజేశారు. ఆమెను ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న విజయరాజు

చింతలపూడి: పేదల వైద్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కె.విజయరాజు అన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం చింతలపూడికి చెందిన కె.జ్యోతికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.70 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జానకిరెడ్డి, జెడ్పీటీసీ నీరజా సుధాకర్, నాయకులు ఎస్ రమేష్‌రెడ్డి, చేపూరి ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కుక్కునూరు: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక చర్చి హాస్టల్ మైదానంలో సూపర్ సిక్స్ మెగా టోర్నమెంట్ ఆటల పోటీలను సర్పంచ్ రావు మీనా వినోద్, పార్టీ మండల అధ్యక్షుడు కుచర్లపాటి నర్సింహారాజు మంగళవారం ప్రారంభించారు. క్రీడల వల్ల శారీరక మానసిక ఆహ్లాదకరం కలుగుతుందని వారు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ మాదిరాజు వెంకన్నబాబు, మండల నాయకులు రావు వినోద్, రాయి సత్యనారాయణ, మల్లేలా చంటి నాయుడు, చేబ్రోలు ఫరిద్, సూర్ల రాము, అయిత కోటేశ్వరరావు, వేల్పుల రవి, వేల్పుల శ్రీను, కుక్కునూరు ప్రసాద్ పాల్గొన్నారు.

వలంటీర్ల నియామకం


వలంటీర్ నియామక పత్రం అందిస్తున్న లక్ష్మి

జంగారెడ్డిగూడెం: వలంటీర్లుగా నిర్దేశించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వలంటీర్లుగా నియమితులైన ముగ్గురికి నియామక పత్రాలను ఆమె అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బలగాల కవాతు


పుట్లగట్లగూడెంలో మార్చ్ ఫాస్ట్

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని పుట్లగట్లగూడెం, లక్కవరం గ్రామాల్లో మంగళవారం పారా మిలటరీ ఫోర్స్, పోలీసులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. లక్కవరం ఎస్సై సుధీర్‌లు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత


లింగపాలెం : యడవల్లిలో రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీ శ్రీధర్, విజయరాజు


చింతలపూడి : చింతంపల్లిలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి విజయరాజు

ఎంపీ కోటగిరి శ్రీధర్

లింగపాలెం: సంక్షేమంతోపాటు అభివృద్ధికీ సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. మంగళవారం లింగపాలెం మండలం యడవల్లి గ్రామం నుంచి యర్రవారిగూడెం వెళ్లే రహదారికి బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ నిధులు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు ఎంపీటీసీ చెలికాని చిట్టియ్య ఆధ్వర్యంలో ఎంపీ శ్రీధర్, వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గం ఇన్‌చార్జి విజయరాజు శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ నేరుగా అందజేస్తున్నామని, పేదలను ఆదుకోవడానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా సీఎం జగన్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని వివరించారు. వీటిని చూసి ప్రతిపక్షాలు ఓర్వ లేకపోతున్నాయన్నారు. సీఎం జగన్ ఆశీర్వదించి పంపించిన పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు, పార్టీ ఏలూరు పార్లమెంటరీ ఇన్‌చార్జి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కంభం విజయరాజు మాట్లాడుతూ సంక్షేమం, సుపరిపాలనే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అర్హతే ప్రమాణికంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్న ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వడ్లాని హరినాథ్‌రాజు, నీరజ, రాష్ట్ర లేబర్‌వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కొఠారి మోహన్, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, సొసైటీ చైర్మన్ రెడ్డిన శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, సీహెచ్ ధర్మరావు, ఏపూరి సూరిబాబు, రావి కొండయ్య, ఇనుగంటి సతీష్, ఇనుగంటి రాజేష్, కోటగిరి ధీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ మేలు చేసిన సీఎం జగన్

చింతలపూడి: ప్రతి గడపకూ మేలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. చింతలపూడి మండలం చింతంపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ తాండ్ర రామకష్ణారావు గృహం వద్ద పార్టీ కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు కలిసి కట్టుగా పని చేసి చింతలపూడిలో మళ్లీ వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు, వెంకటాద్రిగూడెం సర్పంచ్ ఆర్‌వీ రామారావు, పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, ఎంపీటీసీ కె.రామారావు, ఎస్ రమేష్‌రెడ్డి, చేపూరి ఖాదర్‌బాబు, చందా శేఖర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎం దుర్గారావు, ఎస్ కాంతారావు, ఎం దిలీప్, వెంపా కృష్ణ, జి.రాజేష్‌నాయుడు, యర్రంశెట్టి రామకృష్ణారావు, పెరుగు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజ్యలక్ష్మి, బాలరాజు, సునీల్‌ల పర్యటన

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలంలో బుధవారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రాజ్యలక్ష్మి, ఏలూరు పార్లమెంట్ సమన్వయ కర్త కారుమూరి సునీల్‌లు పర్యటించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చందా ప్రసాద్ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు రౌతుగూడెం సమీపంలో కట్కూరు ఆర్అండ్ఆర్ కాలనీలో, పి.నారాయణపురం వద్ద కొరుటూరు ఆర్అండ్ఆర్ కాలనీలో సచివాలయ భవనం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిస్తారని తెలిపారు. పి.అంకంపాలెంలో సచివాలయ భవనం, సీసీ రోడ్లు, కామయ్యపాలెంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం సీసీ రోడ్లు, దర్భగూడెం వద్ద నార్లవరం ఆర్అండ్ఆర్ కాలనీలో సచివాలయం, హెల్త్ క్లినిక్, ఆర్‌బీకేను ప్రారంభిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 1.30 గంటలకు స్వర్ణవారిగూడెంలో ఉన్న ఆర్అండ్ఆర్ కాలనీ తిరుమలాపురంలో, ములగలంపల్లి వద్ద రేపాకుగమ్ములో సచివాలయం, హెల్త్ క్లినిక్, ఆర్‌బీకేలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

బుట్టాయగూడెం: ఇప్పలపాడు సమీపంలో ఉన్న ఏకలవ్య ట్రైబల్ మోడ్రన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ కేఆర్‌పురం ఏడీఏ పీజీ బుచ్చిబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. డీఆర్‌సీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పి.లలితా సుధ, వైఎస్సార్ హెచ్‌యూ కేవీకే వెంకటరామన్నగూడెం సైంటిస్ట్ రాఘవరెడ్డి, హెచ్‌ఓ ఎం సోమశేఖర్, పి.వెంకటరామయ్య మాట్లాడారు.

సీఎం జగన్ వెంటే ప్రజలు


కొయ్యలగూడెం : రేపల్లెవాడలో పొగాకు గ్రేడింగ్ మహిళలతో బాలరాజు దంపతులు


కుక్కునూరు : వైఎస్సార్ సీపీ నాయకులతో బాలరాజు, రాజ్యలక్ష్మి

కొయ్యలగూడెం: ముఖ్యమంత్రి జగనన్న వెంట ప్రజలు ఉంటే, ప్రతిపక్ష పార్టీల ప్రలోభాల వెంట అవకాశవాదులు పరిగెడుతున్నారని వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి విమర్శించారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో మంగళవారం కొయ్యలగూడెం పంచాయతీ పరిధిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవినీతి కోసం అర్రులు చాచిన కొందరు నేతలు తాము ఆశించిన విధంగా సీఎం జగన్ ఉండకపోవడంతో వైఎస్సార్ సీపీని విడిచి వెళుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన అందిస్తోన్న జగన్ వెంట కోట్ల మంది ప్రజలు ఉన్నారన్న సంగతి ఎన్నికల ఫలితాల అనంతరం తెలుస్తుందని వివరించారు. రానున్న ఎన్నికల్లో తన భార్య రాజమ్మ (రాజ్యలక్ష్మి)ను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బాలరాజు ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మట్టా శ్రీను, దాసరి విష్ణు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ నూకల రాము, చిక్కాల దుర్గాప్రసాద్, మారిశెట్టి శ్రీను, చిటికెన నాగార్జున, నిక్కర్ నాగేశ్వరరావు, మడుతూరి శ్రీను, ఎస్ శివాజీ గణేష్, ఎస్కే బాజీ, ఘంటసాల మధు, కొనకళ్ల రాము, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చిడిపి రవి, దూలపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషిచేయండి

కుక్కునూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ పోలవరం నియోజకవర్గ సమన్వయ కర్త తెల్లం రాజ్యలక్ష్మి సూచించారు. కుక్కునూరులో మంగళవారం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎంపీ, పోలవరం నియోజకవర్గ అభ్యర్థులు గెలుపునకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పెద్దరాయిగూడెం పంచాయతీ కన్వీనర్ పోలగాని వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ నెంబర్ పసుపులేటి సత్యనారాయణ, గుమ్మడి సంజీవరావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ ఏపీ


కొయ్యలగూడెంలో దాతలను సన్మానిస్తున్న బాలరాజు దంపతులు

కొయ్యలగూడెం: అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో నవశకం ప్రారంభమైందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం పరింపూడి పంచాయతీ పరిధి రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం-3 భవనాన్ని ఆయన ప్రారంభించారు. రూ.80 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మితో కలిసి బాలరాజు శంకుస్థాపన చేశారు. బోడిగూడెం పంచాయతీ పరిధిలోని అంకాలగూడెంలో రూ.20 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ క్లినిక్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సుమారు రూ.50 లక్షల విలువైన స్థలాలను అందించిన అంకాల గూడెం గ్రామానికి చెందిన తోట రామకృష్ణ, తోట సత్యనారాయణ, తోట భాస్కరరావు సోదరులను ఎమ్మెల్యే దంపతులు సాలువతో సత్కరించి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, వైస్ ఎంపీపీ మట్టా వనజ లక్ష్మి, ఫుడ్ కమిషన్ నెంబర్ గంజిమాల దేవి, ఏఎంసీ వైస్‌చైర్మన్ తాడిగడప రామకృష్ణ, ఎంపీటీసీలు ఘంటా శ్రీను, ఘంటసాల సీనమ్మ, పీఏసీఎస్ అధ్యక్షురాలు రాణి, సంకు కొండ, అడప సత్తిబాబు, గంటా రాంబాబు, పల్లంట్ల శ్రీను, నిడదవోలు రాజ్యలక్ష్మి, ఏలేటి భాస్కర్, గొలిశెట్టి ప్రసాద్, ఏలేటి చిన్న తుక్కయ్య, ఏలేటి చంద్రం, చల్లా సుబ్బారావు, తొంటా వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ


ఇంటి రిజిస్ట్రేషన్ పత్రం లబ్ధిదారునికి అందిస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి, గురునాథరావు, నాయకులు

జంగారెడ్డిగూడెం: జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు శాశ్వత హక్కులు కల్పిస్తూ వారికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు జెట్టి గురునాథరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య అన్నారు. జంగారెడ్డిగూడెంలో సచివాలయం-1, -2 పరిధిలోని లబ్ధిదారులకు మంగళవారం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో జగన్‌మోహన్‌రెడ్డి స్థలం, కట్టుకునేందుకు ఇల్లు మంజూరు చేశారని చెప్పారు. ఇంటిని చక్కదిద్దే మహిళల పేర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి పేదరికం నుంచి ప్రజలను బయపడేందుకు కృషిచేస్తోందని వివరించారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

జంగారెడ్డిగూడెంలోని బుట్టాయగూడెం రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి పరిశీలించారు. రూ.1.72 కోట్లతో చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణాన్ని 20 రోజుల్లో పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతను పాటించాలని అధికారులను ఆమె ఆదేశించారు.

జెట్టికి శుభాకాంక్షలు

ఏజెన్సీ, మెట్ట ప్రాంత సీనియర్ నాయకులు జెట్టి గురునాథరావు వైఎస్సార్ సీపీలోకి చేరడం పార్టీకి ఎంతో బలాన్ని చేకూర్చుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెంలో గురునాథరావును వారు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జెట్టి చేరిక పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొదమ జ్యోతి, మండలాధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, నాయకులు మేడవరపు విద్యాసాగర్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, చిప్పాడ వెంకన్న, కౌన్సిలర్లు పీపీఎన్ చంద్రరావు, పెసరగంటి గంగమ్మ, పెసరగంటి త్రిమూర్తులు జేసీఎస్ కన్వీనర్ అయినాల వెంకట రమణమూర్తి, నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు బత్తిన చిన్న, గెద్దాడ శ్రీను, పందిరాజా, నేత్రు గణేష్, షేక్ అమీర్, కల్యాణ్ వర్మ, కంచర్ల విష్ణు, షేక్ జహీర్ తదితరులు ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం


పీఓ సూర్యతేజ

బుట్టాయగూడెం: స్వార్వత్రిక ఎన్నికల నిర్వాహణకు పూర్తి సన్నద్ధతతో ఉన్నామని ఐటీడీఏ పీఓ, నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం సూర్యతేజ అన్నారు. మంగళవారం ఆయన ఐటీడీఏలోని తన చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడారు. 'పోలవరం నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. తుది ఓటర్ల జాబితా ప్రకారం 2,52,627 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,22,209, మహిళలు 1,30,408, ఇతరులు 10 మంది ఉన్నారు. మొత్తం 284 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. నియోజకవర్గం పెద్దది కావడంతో 44 రూట్లు ఏర్పాటు చేశాం. గతంలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయం వద్ద ఉండేది. ఈ ఎన్నికల్లో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద ఏర్పాటు చేశాం. స్ట్రాంగ్ రూమ్ కూడా ఏర్పాటు చేశాం. పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాం. గత ఎన్నికల్లో కంటే ఓటింగ్ శాతం పెంచే విధంగా ఓటు హక్కుపై అవగాహన కలిగించేందుకు కృషి చేస్తున్నాం.' అని చెప్పారు.

అధికారులతో సమీక్ష

ఎన్నికల నిర్వహణపై కేఆర్‌పురం ఐటీడీఏలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సాయంత్రం పీఓ సమావేశం నిర్వహించారు. నామినేషన్, విత్‌డ్రా, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై అవగాహన కలిగించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, తహసీల్దార్‌లు, ఎన్నికల టీమ్, నామినేషన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు

జంగారెడ్డిగూడెం రూరల్: ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహచోదకులు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గురవాయిగూడెం వీఆర్‌ఏ కొదమ సుబ్బారావు, కామవరపుకోట చెందిన జి.శ్రీనివాసరావు ద్విచక్ర వాహనాలు మంగళవారం గురవాయిగూడెం గ్రామ సమీపంలో దాబా వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో గాయపడిన ఇద్దర్నీ ఏలూరు తరలించారు.

ముగ్గురికి గాయాలు

జంగారెడ్డిగూడెం:మోటార్‌సైకిళ్లు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలైనట్టు హెచ్‌సీ ఎన్ ఉమామహేశ్వరరావు తెలిపారు. వేగవరం గ్రామానికి చెందిన ఎస్ సత్యనారాయణ, రమణ మోటార్ సైకిల్‌ను వేగవరంలో కొవ్వూరుకు చెందిన ఆర్ నాగరాజు అతివేగంగా ఢీకొన్నాడు. సత్యనారాయణ, రమణ, నాగరాజులకు గాయాలయ్యాయి. సత్యనారాయణ ఫిర్యాదుతో నాగరాజుపై కేసు నమోదు చేశామన్నారు.

టి.నర్సాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, లిమిటెడ్.నెం.ఇ-1481,టి.నర్సాపురం

బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం, టి.నర్సాపురం గ్రామములోని గల టి.నర్సాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.నెం.ఇ-1481, టి.నర్సాపురం నందు ఈ దిగువ తెలిపిన బకాయి, బాకీదారులు సదరు సంఘము నందు ఋణము తీసుకొని తిరిగి చెల్లించకపోవుట వలన వారు సంఘమునకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన తేదిలలో డిప్యూటి రిజిస్ట్రారు / ఆఫీసర్ ఆన్‌స్పెషల్ డ్యూటీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారం తేది. 07.03.2024 మరియు 11.03.2024, 14.03.2024 తేదిలలో సీనియర్ ఇన్స్పెక్టర్/ సేల్ ఆఫీసర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచ్ చింతలపూడి వారిచే టి నర్సాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.నెం.ఇ-1481, టి.నర్సాపురం ఆఫీసు భవనము నందు ఈ దిగువ తెలిపిన తేదీలలో బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ. నెం.	జి.నెం.	ఇ.పి.నెం	బకాయి బాకీదారుని పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (యం.సెం)	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం రూపాయలు	వేలం వేయు తేది, సమయం, స్థలము
1	4010	1684/22-23 1580/22-23	ఉప్పల రాంబాబు S/o అప్పారావు	గురువాయిగూడెం	399-2బి	య.1.00సెం	కలవు	రూ.5,19,922/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07.03.2024 ఉ.10.30 లకు టి.నర్సాపురం PACS నందు
2	3855	1543/22-23 1544/22-23	ఊసా సుబ్బారావు S/o రాఘవయ్య	వెంకటాపురం	82-2 70-1బి 69-2 68-4 123	0.87 1.00 0.23 0.92 1.76 య.4.78సెం	కలవు	రూ.17,74,629/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07.03.2024 మ.2.00 లకు టి.నర్సాపురం PACS నందు
3	6170	1571/22-23 1570/22-23	సయ్యద్ మీర్ సహెబ్ S/o ఇమామ్ సహెబ్	టి.నర్సాపురం	403-4	508.20చ.గ	కలవు	రూ.20,10,400/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07.03.2024 మ.2.30 లకు టి.నర్సాపురం PACS నందు
4	5243	39/21-22 49/21-22	అనుమోలు సంధ్యారాణి W/o వెంకట శ్రీనివాస్	దొరసానిపాడు	264/2	1080 చ.గ	కలవు	రూ.18,03,735/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07.03.2024 మ.3.30 లకు టి.నర్సాపురం PACS నందు
5	711	789/22-23 1613/22-23 1614/22-23	నార్లపాటి దుర్గారావు S/o తిరుపతయ్య	టి.నర్సాపురం	708/10	య.2.23 సెం	కలవు	రూ.13,45,242/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07.03.2024 మ.4.30 లకు టి.నర్సాపురం PACS నందు
6	4919	1578/22-23 1577/22-23 1579/22-23 1576/22-23	కొరివి శేషారావు S/o దుర్గయ్య	టి.నర్సాపురం	758-2	య.1.12 సెం	కలవు	రూ.07,78,537/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.11.03.2024 ఉ.10.30 లకు టి.నర్సాపురం PACS నందు
7	3326	2113/22-23 78/21-22 1611/22-23	కొరివి వెంకట సుబ్బలక్ష్మి W/o శేషారావు	టి.నరసాపురం	236-2సి	య.0.80 సెం	కలవు	రూ.02,34,657/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.11.03.2024 ఉ.11.30 లకు టి.నర్సాపురం PACS నందు
8	5781	788/22-23 785/22-23	సాయిల రామకృష్ణ S/o పకీరు	టి.నరసాపురం	273/1బి1 278/1 279/2బి 280/8ఎ 280/9 280/1ఎ 260/9	0.02 1.00 0.10 0.19 0.11 0.10 0.03 1/2 య.1.55 1/2 సెం	కలవు	రూ.15,69,273/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.12.00 లకు టి.నర్సాపురం PACS నందు
9	4223	751/22-23	వెలిది వీర భద్రరావు	కేతవరం	161/2 137/3 113/1	1.48 1.58 1.64 య.4.70 సెం	కలవు	రూ.14,24,428/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.12.30 లకు టి.నర్సాపురం PACS నందు
10	4961	86/21-22 63/21-22 787/22-23	వెలిది నాగబాబు S/o వీర భద్రరావు	కేతవరం	113-1ఎ 137-3ఎ 161-1బి 162-1బి 164-2బి 143-1బి 163-2	1.64 1.58 1.48 0.89 0.81 0.27 0.01 య.6.68 సెం	కలవు	రూ.21,27,467/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.1.30 లకు టి.నర్సాపురం PACS నందు
11	2735	498/16-17 1365/16-17 572/18-19 571/18-19	నిమ్మగడ్డ సీత మహాలక్ష్మి W/o గంగాధరరావు	కేతవరం	138/4	య.5.00 సెం	కలవు	రూ.12,60,542/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.2.00 లకు టి.నర్సాపురం PACS నందు
12	3704	549/16-17 2306/16-17 2284/16-17 587/18-19 746/22-23 3705/22-23 1848/22-23	కాల్నీడి జగన్నాధరరావు S/o రామచంద్రరావు	[illegible]	138/2 227/2 227/4 380/1 381/1	1.04 0.40 0.58 1.80 1.00 య.4.82 సెం	కలవు	రూ.21,18,488/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.2.30 లకు టి.నర్సాపురం PACS నందు
13	4284	2255/16-17 2269/16-17 506/18-19 574/18-19	భీమవరపు వంశీ కృష్ణ S/o ప్రసాద్	ప్రగడవరం	821/2 821/4	0.60 0.78 య.1.38సెం	కలవు	రూ.05,24,708/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.3.00 లకు టి.నర్సాపురం PACS నందు
14	1383	2119/22-23	బంటు నారాయణ S/o తిరుపతయ్య	టి.నరసాపురం	196/1 194/1బి 182/1	0.15 0.07 1.66 య.1.88సెం	కలవు	రూ.01,93,539/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.11.03.2024 మ.4.30 లకు టి.నర్సాపురం PACS నందు
15	4141	93/21-22	గుమ్మళ్ళ వెంకాయమ్మ W/o నాగేశ్వరరావు	టి.నరసాపురం	559-2 559-1	0.90 0.41 య.1.31సెం	కలవు	రూ.02,75,700/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 ఉ.10.30 లకు టి.నర్సాపురం PACS నందు
16	5382	3715/22-23 1519/22-23 1520/22-23	మనుబోలు వెంకటలక్ష్మి W/o త్రిమూర్తులు	[illegible]	472	య.5.50సెం	కలవు	రూ.19,39,906/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.03.2024 ఉ.11.30 లకు టి.నర్సాపురం PACS నందు
17	5143	807/22-23	చిల్లమిల్లి కనక మహాలక్ష్మి W/o సత్యనారాయణ	చింతలపూడి	775/1బి1 775/1ఎ1	0.12 2.35 య.2.47సెం	కలవు	రూ.19,26,523/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.12.00 లకు టి.నర్సాపురం PACS నందు
18	4272	3686/22-23	షేక్ భాతి జాబీ W/o మూధర్ సహెబ్	జంగారెడ్డిగూడెం	539-3	219 చ.గ	కలవు	రూ.10,79,771/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.2.00 లకు టి.నర్సాపురం PACS నందు
19	3611	2297/16-17 3612/22-23	చిట్టిమోద చెన్నారావు S/o వెంకటేశ్వరరావు	అరుగొలను పేట	208-10ఎ 204-8 208-10బి 208-10సి 212-4సి 212-4డి	0.30 0.82 0.27 0.51 0.20 0.10 య.2.20 సెం	కలవు	రూ.07,00,168/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.2.30 లకు టి.నర్సాపురం PACS నందు
20	2949	780/22-23 3711/22-23 1517/22-23 1516/22-23	గుర్రం వెంకట గోపాలరావు S/o మామిళ్ళు	టి.నరసాపురం	552 553/1 553/3 557 782/2 783/2 547	0.51 0.20 0.27 0.28 0.66 0.88 3.94 య.6.69 సెం	కలవు	రూ.35,90,889/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.3.00 లకు టి.నర్సాపురం PACS నందు
21	3675	1541/22-23 1542/22-23	కొక్కొండ దుర్గాచారి S/o శ్రీ రాములు	టి.నరసాపురం గురువాయిగూడెం	242-1బి 140-1 140-2	1.21 0.76 0.84 య.2.81సెం	కలవు	రూ.02,74,199/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.3.30 లకు టి.నర్సాపురం PACS నందు
22	3142	1575/22-23 1574/22-23	రావుబంటు శ్రీను S/o సోమయ్య	టి.నరసాపురం	495-1ఎ 495-2ఎ 495-2బి 268-3 268-4	0.14 0.64 0.20 1.03 1.57 య.3.57 సెం	కలవు	రూ.10,76,270/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.4.00 లకు టి.నర్సాపురం PACS నందు
23	2421	789/21-22 791/21-22 2150/22-23 1945/22-23	నారదల తిరుపతయ్య S/o వెంకయ్య	గురువాయిగూడెం	198/3 180/3	4.27 1.89 య.6.16సెం	కలవు	రూ.07,91,402/- మిగిలిన మొత్తము + దర్శిలా వడ్డీ (−) ఇతర ఖర్చులు	ది.14.03.2024 మ.4.30 లకు టి.నర్సాపురం PACS నందు

స్థలం: టి.నరసాపురం
ది.06.03.2024

సం/- వై.ఏసు కుమార్ సీనియర్ ఇన్స్పెక్టర్/ సేల్ ఆఫీసర్
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.ఏలూరు.H.Q జంగారెడ్డిగూడెం